# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.08.11.2024.

**<u>రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్బంగా బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ. ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.</u>**

ది.09.11.2024 తేదిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "విజయవాడ – శ్రీశైలం మధ్య ప్రయోగాత్మకంగా చేపట్టనున్న సీ ప్లేన్ సర్వీసు"ను విజయవాడలోని పున్నమి ఘాట్ నుండి "స్కై మీట్స్ సీ" పేరుతో సీ ప్లేన్ డెమో కార్యక్రమం ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్య అతిధిగా పాల్గొని "స్కై మీట్స్ సీ" పేరుతో నిర్వహించనున్న సీ ప్లేన్ డెమో కార్యక్రమాన్ని ప్రారంబించడం జరుగుతుంది.

ఈ సందర్బంగా విజయవాడ నగరంలో ది.09.11.2024 తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన సందర్బంగా ఈరోజు పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు ఇతర అధికారులతో కలిసి పున్నమిఘాట్ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను మరియు పార్కింగ్ మొదలగు వివరాలను తెలుసుకుని ప్రజలకు లా & ఆర్డర్ మరియు ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు, బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీచేయడంతో పాటు, తగు సూచనలను అందించడం జరిగింది.

ఈ సందర్బంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... ది.09.11.2024 తేది నుండి రాష్ట్ర ప్రభుత్వం వారు "విజయవాడ – శ్రీశైలం మధ్య ప్రయోగాత్మకంగా సీ ప్లేన్ సర్వీసు" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంబించడం జరుగుతుంది. పున్నమిఘాట్ పరిసర ప్రాంతాలలో కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని, ప్రజలకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి చిన్న లోపాలు లేకుండా భద్రతా పరంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారితో పాటు, ఇన్ చార్జ్ కలెక్టర్ డా. నిధిమీనా గారు, డి.సి.పి.లు గౌతమి షాలి ఐ.పి.ఎస్.గారు, ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి ఐ.పి.ఎస్.గారు, కృష్ణ మూర్తి నాయుడు గారు, ఎస్.వి.డి.ప్రసాద్ గారు, మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ ఐ ఏ ఎస్ గారు, ఎ.డి.సి.పి. జి.రామకృష్ణ గారు, ఏ.సి.పి.లు, రెవెన్యూ అధికారులు, ఫైర్ అధికారులు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు మరియు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

* * *